సత్తమ్మ కుమారుడి వివాహానికి హాజరైన ఎర్రబెల్లి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం హాజరైన మాజీ మంత్రి దయాకర్‌రావు

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 5 : మండలంలోని ధరావత్ తండా శివారు పచ్చర్ల బాయి తండాలో రైతు ఆంగోతు సత్తెమ్మ-అమీనానాయక్ దంపతుల కుమారుడు రాజేందర్-మమత వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగునీరు లేక పంటలు ఎండుతున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత నెల 31న ధరావత్ తండాలో ఆంగోతు సత్తెమ్మ ఎండిన వరి పొలాన్ని పరిశీలించారు. ఆమెకు ధైర్యం చెప్పి తానున్నానని భరోసా ఇచ్చిన విషయం తెలిసిందే. తన కుమారుడు రాజేందర్ వివాహం ఈ నెల 4న ఏర్పాటు చేశామని శుభలేఖను నాడు కేసీఆర్‌కు అందజేశారు. దీనిపై స్పందించిన కేసీఆర్ తన పక్షాన మాజీ మంత్రి దయాకర్‌రావు వివాహ వేడుకలకు వస్తారని, తాను ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో పచ్చర్లబాయి తండాలో జరుగుతున్న వివాహ రిసెప్షన్‌కు ఎర్రబెల్లితోపాటు బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కున్సోతు గేమానాయక్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, వంగ అర్జున్, సుడిగెల హనుమంతు, బొందుగుల సోమయ్య, శీల తిరుమలేశ్, ధరావత్ తండా బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవానాయక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి : ముత్తారంలో మాజీ వార్డు సభ్యుడు కుమార్ తల్లి మృతి చెందారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మండల కేంద్రంలో కమ్మగాని చుక్క సారంగంను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కే కర్ణాకర్‌రెడ్డి నాయకులు ఉన్నారు.

నెల్లుట్లలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

మాదిగలను మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్

లింగాలఘనపురం, ఏప్రిల్ 5 : మాదిగలను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ హెచ్చరించారు. జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై నెల్లుట్లలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను కార్యకర్తలు దహనం చేసి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రాగల్ల ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 70లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి పార్లమెంట్ సీట్ల టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందన్నారు. పదవుల కోసం కండువాలు మార్చే అవకాశవాది ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల ఇన్‌చార్జి నర్సింగ రవి, జిల్లా అధికారప్రతినిధి సందెన రవీందర్, నాయకులు నల్ల లాజరస్, నల్ల ఉపేందర్, నల్ల స్వామి, యాదగిరి, కుమార్, అంజయ్య, సతీశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

రేపు మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్ష

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 5 : జిల్లాలోని ఎనిమిది మోడల్ స్కూల్స్‌లో 6, 7, 8, 9వ తరగతిలో ప్రవేశాలు కల్పించేందుకు ఈ నెల 7న ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము తెలిపారు. శుక్రవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని చౌడారం (జనగామ), బచ్చన్నపేట, నర్మెట, వెల్ది (రఘునాథపల్లి), లింగాలఘనపురం, కొడకండ్ల, జఫర్‌గఢ్, స్టేషన్ ఘన్‌పూర్ మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతి విద్యార్థులకు ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. 7, 8, 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని డీఈవో రాము తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 1253 మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. పరీక్ష సమయానికి గంట ముందుగానే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని డీఈవో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wardens (Female)-4, Telecallers-2, Attractive Salary for deserved candidates. Contact: SUVIDYAA Jr. College, for girls, Nakkalagutta, HNK, Cont: 8885599155, 8885599166, NTW-323235

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253. NT-311882

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

PLOT FOR SALE

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-323036

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా



బచ్చన్నపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్

- **ఘనంగా 116వ జయంతి వేడుకలు**
- **జిల్లా వ్యాప్తంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి**

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 5 : భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద ఘనంగా జరిగాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు, దళిత, గిరిజన, బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరోవైపు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, జిల్లా అధికారులు కలిసి నివాళులర్పించి వెళ్లారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి, దళిత, గిరిజన, బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన, బహుజన ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్, హైకోర్టు అడ్వోకేట్ సాధిక్ అలీ, సీనియర్ అంబేద్కరీయులు రాములు, బొట్ల నర్సింగరావు, మల్లిగారి రాజు, రాంచందర్, మేడె శ్రీనివాస్, గిరిమల్ల రాజు, కాసాని ఉపేందర్, తిప్పారపు విజయ్, మాచర్ల ఆశీష్, మచ్చ కుమార్, ఇరుగు యాకన్న, నర్ర నవీన్, కమలాకర్, తిప్పారపు ప్రసాద్, పులి శ్రీను, శేఖర్, గందమల్ల మల్లేష్, తాళ్లపల్లి రాజశేఖర్, మహేందర్, శ్రీధర్, ఎల్లయ్య, యాదగిరి, అజయ్, శ్రీను, రాజు, భిక్షపతి, వనమైన వెంకట్‌గౌడ్, తేలుకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనగామలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్లలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, నాయకులు నల్ల ఉపేందర్, సందెన రవీందర్, నల్ల లాజరస్, నర్సింగ రవి, నల్ల స్వామి, సోమయ్య పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఎమ్మార్పీఎస్, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్శనాల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు అంజయ్య, కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల మహేందర్, కుమార్, ఎల్లేశ్, గుర్రపు నరేశ్, పైసా రాజశేఖర్, బొట్ల మహేశ్, చింత రాంనర్సయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగ్జీవన్‌రాం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు నడువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కంత్రి సత్తయ్య, మల్యాల బాల్‌నర్సయ్య, గంధమల్ల ఇస్తారి, పైస రాజశేఖర్, మహేందర్, శ్రీధర్, ఎల్లయ్య, యాదగిరి, అజయ్, శ్రీను, రాజు, భిక్షపతి, వనమైన వెంకట్‌గౌడ్, తేలుకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్లలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, నాయకులు నల్ల ఉపేందర్, సందెన రవీందర్, నల్ల లాజరస్, నర్సింగ రవి, నల్ల స్వామి, సోమయ్య పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఎమ్మార్పీఎస్, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్శనాల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు అంజయ్య, కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల మహేందర్, కుమార్, అబ్బయ్య, కుమార్, ఉదయ్, శ్రీకాంత్, విక్రమ్, ఆంజనేయులు, శ్రీకాంత్, చింటూ, వినయ్, రాములు, ఎల్లయ్య, భవనిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర కార్యదర్శి కొమ్మగల్ల కృష్ణ, నాయకులు అంజయ్య, తాడూరి సిద్ధయ్య, సాగర్, రాములు, రాజ్‌కుమార్, శంకర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని తహసీల్ ఆఫీస్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రాజు, ఆంధ్రయ్య జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాల అభ్యన్నతికి కృషి చేసిన జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాకయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహానేత బాబు జగ్జీవన్‌రామ్ అని పలువురు కొనియాడారు. నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కలకోల యాదగిరి, చాడ ఏలియా, చేపూరి చిరంజీవి, కలకోల యాదగిరి, చేపూరి చిరంజీవి, మారపాక వసంత్ , ఐలపాక శ్రీనివాస్, సింగపురం వెంకటయ్య, పృథ్వీ, తాటికొండ ఏలియా, సున్నం యాదగిరి, చింత ఎల్లయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద వివిధ పార్టీలు, సంఘాల నాయకులు నివాళుర్పించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య, నాయకులు తాటికాయల మొగిలి, జ్యోతి యాకయ్య, గాదరి బాబు, కుక్కల ఎల్లయ్య, కైరిక మల్లయ్య, ఎడ్ల తిమోతీ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని బాక్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, గోనె మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పెనుగొండ రమేశ్, లావుడ్యా భాస్కర్ పాల్గొన్నారు.

ఆందోళనలో దళిత, గిరిజన ప్రజా సంఘాలు..

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ప్రతి ఏటా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి వేడుకలు నిర్వహించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలోని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు ప్రజా ప్రతినిధులను మినహాయించి ఏ పార్టీకి సంబంధంలేని అంబేద్కర్ యువజన సంఘం, ఇతర దళిత, గిరిజన, బహుజన ప్రజా సంఘాలతో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అధికారులు వేడుకలు జరుపాల్సి ఉండేదని ప్రజాసంఘాల నాయకులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టరేట్లలో అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, కేవీపీఎస్, ఇతర ప్రజా సంఘాలతో కలిసి కలెక్టర్లు మహనీయుడు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తే, జనగామలో మాత్రం కేవలం ప్రభుత్వ ఉద్యోగులతో మాత్రమే కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, షెడ్యూల్డ్ కులాల జిల్లా అభివృద్ధి అధికారి దయానందరాణి వేడుకలు నిర్వహించారని డాక్టర్ జేరిపోతుల పరశురామ్ అసహనం వ్యక్తం చేశారు. ముమ్మాటికీ ఇది దళిత, గిరిజన, బహుజన సమాజాన్ని ఎన్నికల కోడ్ పేరిట అధికారులు అవమానపర్చడమే అన్నారు. మిగతా జిల్లాల్లో అలా.. ఇక్కడ ఇలా.. జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఎన్నికల కోడ్ అనేది ఏ జిల్లాలో అయినా ఒకే విధంగా ఉంటుందన్నారు. జనగామలో మాత్రం దీనికి విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా ఇక్కడి అధికారులు ఏకంగా జాతీయ నాయకుడు, గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముసుగు వేశారంటే వారు చేస్తున్న విధుల పై అంకితభావం, మహనీయులపై గౌరవం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని పరశురామ్ విమర్శించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముసుగేసిన అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

కొడవటూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, ఏప్రిల్ 5 : మండలంలోని కొడవటూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఐకేపీ సీసీ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని రైతులు తీసుకొస్తే గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతులు బండ నిర్మల, మహేశ్వరి, పద్మ, ఎల్ల పద్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నర్మెట, ఏప్రిల్ 5: అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నెబోయినగూడేనికి చెందిన గంగరబోయిన కృష్ణ(28) సెకండ్ హ్యాండ్ కార్ల కొనుగోలు, అమ్మకాలు చేస్తుండేవాడు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా వ్యాపారంలో అప్పులు పెరగడంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన కృష్ణ ఈ నెల 2న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స కోసం బాధితుడిని హైదరాబాద్‌లోని దవాఖానలో చేర్చగా శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

కృష్ణ (ఫైల్)

పేద యువతి పెళ్లికి ఆర్థిక సాయం

జఫర్‌గఢ్, ఏప్రిల్ 5 : తిమ్మంపేటకు చెందిన నిరుపేద యువతి నాగారపు స్వీటి వివాహం శుక్రవారం జరిగింది. వివాహ వేడుకలకు జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ దంపతులు హాజరై రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సంతోష్, యాదగిరి, తూళ్ల కుమార్, నరహరి, తిరుపతి, షరీఫ్, భాస్కర్, నాగారపు ఎల్లయ్య, బన్నీ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న బేబీ శ్రీనివాస్ దంపతులు

ఆలయాల్లో శశాంక్ గోయల్ పూజలు

పాలకుర్తి, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంతోపాటు వల్మిడిలోని సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్ దర్శించుకున్నారు. సోమేశ్వరస్వామితోపాటు సీతారాములకు ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చండికా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ వెంకటేశం, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వల్మిడిలో పూజలు చేస్తున్న శశాంక్ గోయల్

ఎమ్మెల్యే 'పల్లా'ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్, ఏప్రిల్ 5 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పల్లాకు పుష్పగుచ్చం అందించి మాట్లాడుతూ జఫర్‌గఢ్ మండలంలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కోత్వాల కుమార్, తాటికాయల వరుణ్, ఇల్లందుల రాజు, తాటికాయల యాకయ్య, కుంటాల యాకనాథం, సింగారపు శ్రీధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో బీఆర్ఎస్ నాయకులు

జీడికల్‌లో అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీజ్

లింగాలఘనపురం, ఏప్రిల్ 5 : మండలంలోని జీడికల్‌లో బెల్టుషాపుపై శుక్రవారం దాడి చేసి అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. అక్రమంగా నిల్వ చేసిన రూ.15,560 విలువైన మద్యాన్ని సీజ్ చేశారు. బెల్టు షాపు నిర్వాహకుడు రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

పోలీసులు సీజ్ చేసిన మద్యం

డీసీఎంను ఢీకొన్న బైక్ : ఇద్దరికి తీవ్ర గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 5 : డీసీఎంను బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్‌కు చెందిన రామంచ జాషువా, బాబు బైక్‌పై శుక్రవారం హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని రాఘవాపూర్ వద్దనున్న రైస్‌మిల్లులో అన్‌లోడ్ చేసి రాంగ్ రూట్‌లో వస్తున్న డీసీఎంను వీరి బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో జాషువా, బాబు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 వాహన ఈఎంటీ రాజేంద్రప్రసాద్, పైలట్ యాకయ్య బాధితులను చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు.

'బీజేపీకి గుణపాఠం చెప్పాలి'

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 5 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించి ప్రధాని పదవి నుంచి మోదీని గద్దె దించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో దేశంలో మతోన్మాదం పెరిగిందని, దళితులు, గిరిజనులపై దాడులు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీని ఓడించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు, మారపాక వసంత్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 5 : కరుణాపురం క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్, సొసైటీ